ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
జిల్లా వార్తలు

గురువారం 13 జూన్ 2024



మంత్రి టీజీ భరత్‌ను అభినందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ


ప్రమాణస్వీకారం చేస్తున్న టీజీ భరత్




ప్రమాణ స్వీకారం చేస్తున్న బీసీ జనార్దన్ రెడ్డి

వరించిన అదృష్టం


ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎన్ఎండీ ఫరూక్

టీజీ భరత్ ప్రొఫైల్



- పేరు : టీజీ భరత్
- పుట్టిన తేది : 1976, ఆగస్టు 5
- విద్యార్హత : ఎంబీకే (యుకే)
- స్వగ్రామం : కర్నూలు నగరం
- వృత్తి : పారిశ్రామికవేత్త, రాయలసీమ ఐస్ప్రెంథ్ ఐపో లిమిటెడ్ కమిటీకి సీఎండీ
- కుటుంబ నేపథ్యం:
- తల్లిదండ్రులు - టీజీ వెంకటేశ్, టీజీ రాజ్యలక్ష్మి
- భార్య - టీజీ శిల్ప
- సోదరీమణులు - టీజీ జ్యోత్స్న, మౌర్య
- కుమార్తె - టీజీ శ్రీఆర్య
- కుమారుడు - టీజీ విభు

రాజకీయ నేపథ్యం: టీజీవీ గ్రూప్స్ జూనియర్ ఛైర్మన్‌గా, యువ పారిశ్రామికవేత్తగా, వ్యాపార రంగాల్లో టీజీ భరత్ చురుకైన పాత్ర పోషించారు. తండ్రి టీజీ వెంకటేశ్ వైఎస్సార్, కిరణ్‌కుమార్ రెడ్డి, రోశయ్య కేబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. అనంతరం రాజ్యసభ ఎంపీగా కొనసాగారు. తండ్రి టీజీ వెంకటేశ్ రాజకీయ వారసుడిగా 2019లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టిన టీజీ భరత్ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఓటమి చవి చూసిన టీజీ భరత్ ఆ రోజు నుంచే గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఈ ఎన్నికల్లో మళ్లీ టీడీపీ అభ్యర్థిగా కర్నూలు నుంచే పోటీ చేసి విజయం సాధించారు. చంద్రబాబు మంత్రి వర్గంలో స్థానం దక్కించుకున్నారు. కర్నూలు జిల్లా నుంచి ఇప్పటి వరకు మంత్రులుగా పని చేసిన వారిలో అతి చిన్న వయస్కుడు టీజీ భరత్ కావడం కొసమెరుపు. రాజకీయాల్లో రాణిస్తూనే టీజీబీ యూత్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. తమ కంపెనీల తరఫున రూ.కోట్లు విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

బీసీ జనార్దన్‌రెడ్డి ప్రొఫైల్



- పేరు : బీసీ జనార్దన్ రెడ్డి
- పుట్టిన తేదీ : 1960 జూలై 5
- స్వస్థలం : బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామం
- తల్లిదండ్రులు : బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మీదేవి
- భార్య : బీసీ ఇందిరమ్మ
- పిల్లలు : బీసీ మనోహర్ రెడ్డి, మనోరమ, శ్రీలక్ష్మి
- విద్యార్హత : బీఏ
- సోదరుల పేర్లు : బీసీ బాలతిమ్మారెడ్డి, బీసీ రాజారెడ్డి, బీసీ రామనాథరెడ్డి

రాజకీయ నేపథ్యం: బనగానపల్లెకు చెందిన బీసీ జనార్దన్‌రెడ్డి మొదట వ్యాపారవేత్త. స్థానిక నేత కాటసాని రామిరెడ్డి ఆగడాలకు చెక్ పెట్టేందుకు 2010లో రాజకీయ రంగప్రవేశం చేశారు. 2011లో టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. 2014 ఎన్నికల్లో బనగానపల్లె టికెట్ దక్కించుకోవటమే కాకుండా, పోటీ చేసిన మొదటిసారే బలమైన ప్రత్యర్థి కాటసాని రామిరెడ్డిపై 17,341 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. ఈ ఎన్నికల్లో నంద్యాల పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే బీసీ కావటం గమనార్హం. ఇక 2019 ఎన్నికల్లో వైసీపీ గాలి వీయడంతో అదే ప్రత్యర్థి కాటసాని రామిరెడ్డి చేతిలో ఓటమి పాలయ్యాడు. గత ఎన్నికల్లో ఓటమికి ప్రతీకారంగా చిరకాల ప్రత్యర్థి కాటసానిపై 25,566 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

- ఉమ్మడి జిల్లాకు మూడు మంత్రి పదవులు
- మంత్రులుగా టీజీ భరత్, ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం
- విధేయతకు ఫరూక్ మారుపేరు
- కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన బీసీ
- యంగ్ మినిస్టర్‌గా టీజీ భరత్‌కు చాన్స్
- కర్నూలు, నంద్యాల జిల్లాలపై సీఎం చంద్రబాబు మార్క్

ఫరూక్ విధేయతకు పట్టం.. కష్టకాలంలో పార్టీని ఆదుకున్న బీసీకి అందలం.. యువతను ప్రోత్సహిస్తూ టీజీ భరత్‌కు సువర్ణావకాశం... వెరసి ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి ఏకంగా ముగ్గురికి మంత్రులుగా అవకాశం కల్పించారు సీఎం చంద్రబాబు నాయుడు. గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు మంత్రి పదవులు దక్కడంపై ఇటు పార్టీ వర్గాల్లో.. అటు ప్రజల్లో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రివర్గ కూర్పులో సమన్యాయం పాటించిన సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు సముచిత ప్రాధాన్యం కల్పించారు. చరిత్రలో తిరుగులేని విజయాన్ని కట్టపెట్టిన కర్నూలు, నంద్యాల జిల్లాలపై చంద్రబాబు తనదైన మార్క్ చూపించారు. బుధవారం కృష్ణా జిల్లా కేసరపల్లిలో జరిగిన మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో సీఎంగా చంద్రబాబుతో పాటు రాష్ట్ర మంత్రులుగా బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండీ ఫరూక్, కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్ ప్రమాణ స్వీకారం చేశారు.


కర్నూలు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర మూడో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పట్టాభిషేకం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా, మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సహా విదేశ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరు కాగా.. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు హర్షధ్వానాల మధ్య రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చంద్రబాబు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కేసరపల్లి కేంద్రంగా సాగిన పట్టాభిషేక మహోత్సవం వైభవంగా జరిగింది. మంత్రి వర్గంలో ఉమ్మడి జిల్లాలో ముగ్గురికి మంత్రి పదవులు వరించాయి. కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్, నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండీ ఫరూక్, బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో టీజీ భరత్ యువకుడు. చంద్రబాబు కేబినెట్‌లో వీరికి కీలక శాఖలు దక్కే అవకాశం ఉంది. జిల్లాలో జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి రెండు పార్లమెంటు, 12 అసెంబ్లీ స్థానాల్లో అఖండ విజయాన్ని అందుకుని చరిత్ర సృష్టించింది. చంద్రబాబు తన మంత్రివర్గంలో ముగ్గురికి అవకాశం ఇచ్చి జిల్లాపై తనకున్న మమకారాన్ని మరోసారి చాటుకున్నారు.



యువనేత భరత్‌కు సువర్ణావకాశం

సీఎం చంద్రబాబు మంత్రి వర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన టీజీ భరత్ టీడీపీ యువనేత, యువగళం పాదయాత్ర సారధి నారా లోకేశ్‌కు విధేయుడుగా ఉంటున్నారు. చంద్రబాబు కుటుంబానికి ఎంతో దగ్గరయ్యారు. ఆర్యవైశ్య సామాజిక వర్గం కోటాలో మంత్రి పదవి దక్కించుకున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, టీజీవీ గ్రూప్స్ అధినేత, మాజీ రాజ్యసభ ఎంపీ టీజీ వెంకటేశ్ వారసుడిగా 2014లో టీజీ భరత్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. కర్నూలు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆనాడు ఒక్క చాన్స్ అనే గాలిలో స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు. అయినా.. కుంగిపోకుండా ఓటమినే విజయానికి మెట్లుగా మలుచుకుని ముందడుగు వేశారు. కార్పొరేట్ ఆఫీసును వదిలి మౌర్యఇన్ హోటల్‌లో ప్రత్యేకంగా రాజకీయ (టీడీపీ) ఆఫీసును ఏర్పాటు చేసి ప్రజలకు 12 గంటలకు పైగా అందుబాటులో ఉంటూ వచ్చారు. రాజకీయ వ్యూహాలు, ఎత్తులకు పైఎత్తులు అమలు చేస్తూ ముందుకు సాగారు. టీడీపీ అధిష్ఠానం ఇచ్చిన కార్యక్రమాలు కాకుండా నియోజకవర్గానికి తాను ప్రత్యేక హామీలు ఇస్తూ ప్రజలతో మమేకమయ్యారు. యువనేత నారా లోకేశ్ పాదయాత్ర, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేపట్టిన సభలను సక్సెస్ చేశారు. ఇక్కడ ఓటమి తప్పదని ముందే గుర్తించిన వైసీపీ తమ అభ్యర్థిగా ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌ను తప్పించి ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ చేత బలవంతంగా రాజీనామా చేయించి బరిలో దింపారు. ఇంతియాజ్ పై భరత్ 18,850 ఓట్ల ఆధిక్యతతో ఘన విజయం సాధించారు. తొలి విజయంతోనే చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

ఎన్ఎండీ ఫరూక్ ప్రొఫైల్



- పేరు : ఎన్ఎండీ ఫరూక్
- పుట్టిన తేదీ : 1950 మే 15
- స్వస్థలం : నంద్యాల
- తల్లిదండ్రులు : జైతూన్‌బీ, నశ్యం ఇబ్రహీం సాహెబ్
- భార్య : మహబూబ్ చాంద్
- పిల్లలు : ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. పర్వేజ్, ఫయాజ్, ఫిరోజ్, ఫాజిల్, ఖలీల్ నవాజ్
- విద్యార్హత : పీయూసీ

రాజకీయ నేపథ్యం: ఎన్ఎండీ (నశ్యం మహమ్మద్) ఫరూక్ టీడీపీ సీనియర్ నేత. పార్టీకి వీర విధేయుడు. టీడీపీ ఆవిర్భావం సమయంలో ఎన్టీఆర్ సమక్షంలో టీడీపీలో చేరిన నాటి నుంచి ఇప్పటి వరకు టీడీపీలోనే కొనసాగుతున్నారు. 1981లో కౌన్సిలర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పనిచేశారు. 1985 ఎన్నికల్లో తొలిసారిగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టిన ఎన్ఎండీ ఫరూక్‌కు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కేబినెట్‌లో చక్కర శాఖ మంత్రిగా స్థానం దక్కించుకున్నారు. అనంతరం 1994, 1999 ఎన్నికల్లో గెలిచిన ఫరూక్ శాసన సభ డిప్యూటీ స్పీకర్‌గా, రాష్ట్ర పురపాలక శాఖ, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రిగా పదవులను అలంకరించారు. 2004లో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2014లో నంద్యాల ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. గవర్నర్ కోటాలో 2017లో ఎమ్మెల్సీ పదవి దక్కించుకోవటమే కాకుండా, మండలి చైర్మన్ పదవి చేపట్టారు. ఇక 2018 నవంబర్‌లో మంత్రివర్గ విస్తరణలో ఫరూక్‌కు మరోసారి మంత్రి పదవి చేపట్టి రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిపై 12,333 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ప్రస్తుత మంత్రివర్గ విస్తరణలో సీనియర్ మంత్రిగా అవకాశం దక్కించుకున్నారు.

ఐ టీజీ భరత్..

కర్నూలు నియోజకవర్గం నుంచి తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టిన టీజీ భరత్‌కు అధినేత చంద్రబాబు తన కేబినెట్‌లో స్థానం కల్పించారు. గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఐ టీజీ భరత్.. (టీజీ భరత్ అను నేను) అంటూ ఇంగ్లీషులో ప్రమాణ స్వీకారం చేశారు. చంద్రబాబు సహా మంత్రులు అందరూ తెలుగులో ప్రమాణ స్వీకారం చేస్తే టీజీ భరత్ ఒక్కడే ఇంగ్లీషులో ప్రమాణ స్వీకారం చేయడం కొసమెరుపు. అనంతరం ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, గవర్నర్ నజీర్‌ల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి భరత్‌ను చంద్రబాబు పరిచయం చేశారు. అనంతరం టీజీ భరత్ వేదికపై ఆసీనులైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, మెగాస్టార్ చిరంజీవి, తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ తదితరుల ఆశీస్సులు అందుకున్నారు.

బాబు పట్టాభిషేక మహోత్సవంలో తమ్ముళ్ల జోష్


చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన తిక్కారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మాండ్ర శివానందరెడ్డి

కర్నూలు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద బుధవారం జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టాభిషేక మహోత్సవానికి జిల్లా నుంచి టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. అదే క్రమంలో టీజీ భరత్ మంత్రిగా ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని వీక్షించేందుకు ఆయన తల్లిదండ్రులు టీజీ వెంకటేశ్, టీజీ రాజ్యలక్ష్మి, భార్య టీజీ శిల్ప కూతురు, కొడుకు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి, కోడుమూరు మాజీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు బీవీ జయనాగేశ్వరరెడ్డి, కేఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఆదోని టీడీపీ ఇన్‌చార్జి కే. మీనాక్షినాయుడు, ఆలూరు, మంత్రాలయం టీడీపీ నాయకులు వీరభద్రగౌడు, ఎన్. రాఘవేంద్రరెడ్డితో పాటు జిల్లాకు చెందిన ప్రముఖ నాయకులు, టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బాబు ప్రమాణ స్వీకారోత్సవ సభలో సందడి చేశారు. అదే క్రమంలో జిల్లాలో బాబు ప్రమాణ స్వీకారం చేసిన సమయంలోనే పల్లె నుంచి జిల్లా కేంద్రం వరకు టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుని బాణసంచా కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు.

సునయన ఆడిటోరియంలో ప్రత్యక్ష ప్రసారం


కర్నూలు కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలను కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టర్ జి.సృజన వీక్షించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ఏడు చోట్ల జిల్లా యంత్రాంగం ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు చేసింది. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో కలెక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో మధుసూదన్‌రావు ఇతర జిల్లా అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఏడీ జయమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఆర్అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, హౌసింగ్ పీడీ సిద్దలింగమూర్తి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, కర్నూలు ఆర్డీవో సీఈవో శేషిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

జిల్లా నుంచి భారీగా తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు


సీఎం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న అధికారులు

కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి

టీజీ భరత్, రాష్ట్ర మంత్రి



కర్నూలు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం మరువలేని ఆనందం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధికి తొలి ప్రాధాన్యత, పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి కల్పించడం నా లక్ష్యం. ప్రధాని మోదీతో మాట్లాడుతూ మా జిల్లాకు కియా వంటి పరిశ్రమలు కావాలని కోరాను. ఆరు నెలలు ఏడాదిలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. కర్నూలు-విజయవాడ రెగ్యులర్ విమాన సర్వీసును ఏర్పాటు చేస్తాను. జిల్లాలో అందరూ ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుని వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తా. జిల్లాలో అసంపూర్తి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాను. సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఇంటికి అందేలా కృషి చేస్తాను.

టీజీ భరత్‌కు మంత్రి పదవిపై సంబరాలు

కర్నూలు(అర్బన్), జూన్ 12: కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్‌కు మంత్రి వర్గంలో స్థానం దక్కడంతో నగరంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నారు. మంగళవారం గన్నవరంలోని కేసరపల్లిలో ప్రమాణస్వీకారం అనంతరం నగరంలోని పలు వార్డుల్లో అభిమానులు, కార్యకర్తలు, నాయ కులు టీజీ భరత్ మంత్రి అంటూ నినాదాలు చేశారు. టీజీ భరత్ నివాసం వద్ద, మౌర్యఇన్‌లోని తన నివాసం వద్ద రంగులు చల్లుకుని,



జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



కొండారెడ్డి బురుజు ఎదుట టీడీపీ నాయకుల సంబరాలు



కొండారెడ్డి బురుజు వద్ద నృత్యం చేస్తున్న టీడీపీ శ్రేణులు, మహిళలు

బాణసంచా పేల్చారు. ప్రకాష్‌నగర్ ఆర్చి వద్ద సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి టీజీ భరత్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. ధర్మపేట సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకు న్నారు. అనంతరం కొండారెడ్డి వద్ద కేక్ కట్ చేసి టపాసులు పేల్చారు.

టీడీపీ కార్యాలయంలో సంబరాలు: చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడంతో జిల్లా వ్యాప్తంగా టీడీపీ నాయకులు సంబరాలు చేసు కున్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు వి. హనుమంతరావు చౌదరి ఆధ్వర్యం లో నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్లెల పుల్లారెడ్డితో కలిసి చంద్రబాబు ప్రమా ణ స్వీకార కార్యక్రమాన్ని టీవీలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల కట్ట భాస్కరరెడ్డి, షేక్షావలి, ఎల్వీ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● **చౌరస్తా వై జంక్షన్‌లో..** చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా బళ్లారి చౌరస్తా సమీపంలోని వై జంక్షన్‌లో మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్లెల పుల్లారెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సాహిల్ బాషా, డాక్టర్ మురళీకృష్ణ, రఘు ఆచారి, శ్రీనివాసులు, రాజు, మహబూబ్ బాషా, హరి పాల్గొన్నారు.

● **టీడీపీ బీసీ సెల్ అధ్వర్యంలో..** జిల్లా టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్య క్షుడు సత్రం రామ కృష్ణుడు ఆధ్వర్యంలో చంద్రబాబు, టీజీ భరత్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా, టీజీ భరత్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జిల్లా అభివృద్ధిపై ఆశలు చిగురించాయన్నారు.

● టీజీ భరత్‌కు మంత్రి పదవి రావడంతో టీజీవీ యూత్ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా పలు వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు సంబ రాలు చేసుకున్నారు. బుధవారం ప్రకాష్‌నగర్, రోజావీధిలో సీనియర్ నాయకుడు, టీజీవీ యూత్ అధ్యక్షుడు దేవా ఆధ్వర్యంలో నాయ కులు, కార్యకర్తలు భారీగా హాజరయి సంబరాలు జరుపుకున్నారు.

● **టీజీ భరత్‌కు అభినందనలు:** టీజీ భరత్‌కు మంత్రి పదవి వరించడంతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర అభినందనలు తెలిపారు. బుధవారం గన్నవరంలో కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



టీజీ భరత్ కటౌట్ వద్ద డ్రమ్స్ వాయిస్తున్న టీడీపీ శ్రేణులు



వై జంక్షన్‌లో సంబరాల్లో టీడీపీ నాయకులు, మంత్రి టీజీ భరత్‌ను కలిసిన నంద్యాల నాగేంద్ర, కర్నూలులో సంబరాలు జరుపుకుంటున్న టీజీవీ యూత్

టీజీ భరత్‌తో ప్రగతి పథంలో కర్నూలు



మాట్లాడుతున్న సండేల్ చంద్రశేఖర్

కర్నూలు (కల్చరల్), జూన్ 12: నూతనంగా మంత్రి పదవి చేపట్టిన కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్‌తో కర్నూలు నగర ప్రగతి పథంలో దూసుకుపో తుందని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి నాయకుడు సండేల్ చంద్రశేఖర్, సీవీ దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం నగరంలోని మౌర్య ఇన్ వద్ద టీజీ భరత్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున బాణ సంచా కాలుస్తూ, పసుపు రంగు చల్లుకుం టూ సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘాల నా యకులు మాట్లా డుతూ నూతన పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధికి మార్గం చూపుతారన్నారు. తాగునీటి సమస్యతోపాటూ ఇతర మౌలిక సమ స్యలన్నీ టీజీ భరత్ హయాంలో తొలగిపోతాయని వారు పేర్కొన్నారు.

● రాష్ట్ర మంత్రిగా టీజీ భరత్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకట రామరాజు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. టీజీ భరత్ మంత్రి హోదాలో బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు



మిఠాయిలు తినిపించుకుంటున్న ఏపీ ఎన్జీవో నాయకులు

కర్నూలు(కలెక్టరేట్), జూన్ 12: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడుకు జిల్లా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంగల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. నూతన ప్రభుత్వం ఉద్యోగుల సమ స్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జవహర్, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాశన్న, రామక్రిష్ణ, మద్దిలేటి, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సాయిబాబా, మోహన్, శ్రీనివాస్, రవి ప్రకాష్ వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్, మద్దిలేటి పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

న్యాయాధికారి పి. దివాకర్



కార్మిక శాఖ అధికారులతో చర్చిస్తున్న న్యాయాధికారి

కర్నూలు(లీగల్), జూన్ 12: కార్మికులుగా మారుతున్న బాలల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి, న్యాయాధికారి పి. దివాకర్ కోరారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళ వారం స్థానిక న్యాయ సేవా సదన్ భవన్‌లో కార్మిక శాఖ అధికారులతో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బాలలను పనిలో పెట్టుకోవడం చట్ట వ్యతిరే కమని అన్నారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీలక్ష్మి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎంఎల్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయండి

కర్నూలు(న్యూసిటీ), జూన్ 12: ఈ నెల 15న జరిగే డప్పు కళాకారుల జిల్లా కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఏపీ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ఆనంద్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం కార్మిక కర్షక భవన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డప్పు కళాకారులకు తీరని అన్యాయం చేసిందన్నారు. డప్పు కళాకారుల డిమాండ్లను చర్చించి నూతన ప్రభు త్వం ముందు ఉంచేందుకు కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి జే.వెంకటేశ్వర్లు, జయ రాముడు, ఏసన్న, బిచ్చన్న పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి మార్గదర్శి చంద్రబాబు

- హుశేనాపురంలో అంబరాన్నంటిన సంబరాలు
- భారీగా తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పొదుపు మహిళలు

ఓర్వకల్లు, జూన్ 12: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును ప్రజలు గెలిపించారని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని హుశేనాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో సంబ రాలు జరుపుకొన్నారు. ఎల్ఈడీ స్క్రీన్‌పై చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వీక్షించారు. అలాగే కళాకారులు పాడిన ఎన్టీఆర్ పాటలు, టీడీపీ గీతాలు హోరెత్తిం చాయి. చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా మల్లెల రాజశేఖర్, ఆయన సతీమణి జ్యోతి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మల్లెల రాజశేఖర్ దంపతులను, మండల ఐక్య సంఘం గౌరవ సలహాదారు విజయభారతిని టీడీపీ నాయకులు, పొదుపు మహిళలు సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ నాలుగో సారి ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడం శుభపరిణా మమన్నారు. సైకో జగన్‌ను ఓటర్లు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేస్తారని, మెగా డీఎస్సీపైనే మొట్టమొదటి సంతకం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో కాల్వబుగ్గ మాజీ చైర్మన్ చంద్రపెద్ద స్వామి, ముస్లిం మైనార్టీ



పొదుపులక్ష్మి ఐక్యసంఘం గౌరవ సలహాదారాలు విజయభారతిని సన్మానిస్తున్న పొదుపు మహిళలు

నాయకుడు మహబూబ్‌బాషా, కాపు సంఘం నాయకులు కేవీ మధు, టీడీపీ తెలుగు యువత మండల అధ్యక్షుడు రాము, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, నాయకులు విశ్వేశ్వరరెడ్డి, అంగడి శ్రీనివాసులు, ఆకుల మహేష్, లక్ష్మీకాంతరెడ్డి, అన్వర్, శేఖరప్ప, బజారు, జగదీష్, జీకే శేఖర్, గొల్ల నాగరాజు, రామ మద్దిలేటి, దేవేంద్ర, వేణు, వెంకటసుబ్బయ్య, జయకృష్ణ, పొదుపు మహిళలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించిన అధికారులు

కల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార వేడుకలను బుధవారం కల్లూరు ఎంపీడీఓ కా ర్యాలయంలో అధికారులు వీక్షించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల అధికారులు ఈ వేడుకలను తిలకించారు.



చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షిస్తున్న కల్లూరు ఎంపీడీవో కార్యాలయ అధికారులు, డ్యాన్స్ చేస్తున్న కళాకారులు

కలెక్టర్‌కు అభినందనలు



కలెక్టర్‌కు అభినందనలు తెలుపుతున్న ఏపీఆర్ఎస్ఏ నాయకులు

కర్నూలు(కలెక్టరేట్), జూన్ 12: సార్వత్రిక ఎన్నికలు-2024ను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించిన కలెక్టర్ జి. సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డీఆర్వో మధుసూదన్‌రావులను ఏపీఆర్ఎస్ఏ జిల్లా శాఖ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గిరికుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగరాజు, వేణుగోపాలరావు, రజిని కాంత్‌రెడ్డి, రామాంజనేయులు, నాగార్జున, మల్లికార్జున, లోకేశ్, ధనుంజయ, సుధాకర్, వెంకటేశ్వర్లు, ఓంకార్ లోకేశ్వరి, కృష్ణవేణి, శివపార్వతి పాల్గొన్నారు.

రిచ్‌మండ్ విలాస్‌లో చోరీ

కర్నూలు, జూన్ 12: నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో రిచ్‌మండ్ విలాస్‌లో చోరీ జరిగింది. హీరాలాల్ అనే వ్యక్తి టీచర్‌గా పని చేస్తున్నారు. ఈయన న గత నెల 26వ తేదీ అత్త (భార్య తల్లి) ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో కుటుంబ సభ్యులతో కలిసి హైదరా బాదు వెళ్లారు. తిరిగి బుధవారం ఇంటికి వచ్చి చూస్తే ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలోని నగలు అపహ రణకు గురైనట్లు గుర్తించారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. పోలీ సులు సంఘ టనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సుమారు 13 తులాల మేర బంగారు నగలు అపహరణకు గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

● అలాగే బృందావన్ కాలనీలో ఏఎస్ఐ ఇంట్లో చోరీ జరి గింది. ఈనెల 8వ తేదీన తాడిపత్రిలో బందోబస్తుకు వెళ్లాడు. ఆ మరుసటి రోజే దొంగలు పడిన విషయాన్ని స్థానికులు, బంధువులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత బందోబస్తు నుంచి వచ్చిన ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు 8.50 తులాల బం గారు ఆభరణాలు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేశారు.

కిడ్నీ వ్యాధితో ఆస్పత్రికి వెళితే..బయటపడ్డ క్యాన్సర్

కర్నూలు(హాస్పిటల్), జూన్ 12: కిడ్నీ సంబంధిత సమస్యతో వచ్చిన ఓ వృద్ధుడికి వైద్య పరీక్షలు చేస్తే రక్త క్యాన్సర్ బైటపడింది. ఆలూరు ప్రాంతానికి చెందిన 64 ఏళ్ల గోవిందప్పకు కిడ్నీ వ్యాధితో కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌కు వచ్చారు. అక్కడ నెఫ్రాలజిస్టు డాక్టర్ అనంతరావు పరీక్షలు చేయగా కిడ్నీలు సాధా రణంగా కనిపించాయి. అయితే ప్రతి పది లక్షల మందిలో ఒక్కరికి వచ్చే అత్యంత అరుదైన వాస్క్యులర్ లిమిటెడ్ అమైలోయిడోసిస్ అనే క్యాన్సర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. దీంతో రోగికి కిమోథెరపీ ప్రారంభించారు.

గాజులదిన్నె పెండింగ్ పనులు పూర్తి చేయండి

కర్నూలు(అగ్రికల్చర్), జూన్ 12: గాజులదిన్నె ప్రాజెక్టుకు చేపట్టిన మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కబీర్‌బాషాకు సీపీఎం జిల్లా కమిటీ బుధవారం వినతి పత్రం అందించారు. ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురు స్తుండటంతో గాజులదిన్నె జలాశయానికి వరద ప్రవాహం మొదలైందని, ఈ పరిస్థితుల్లో పూర్తి సామర్థ్యం 5.30 టీఎంసీల నీటిని నిల్వ చేసేందు కోసం మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, కార్యవర్గ సభ్యులు నారాయణ కోరారు.

తప్పుడు వార్తలతో విదేశీ విద్యకు దూరం

కర్నూలు(అర్బన్), జూన్ 12: తప్పుడు వార్తలతో ఎందరో విద్యార్థులు విదేశీ ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని ఐహెచ్ఎస్ఎం సంస్థ డీన్ డాక్టర్ భాను ప్రకాష్ అన్నారు. బుధవారం నగరంలోని డీవీఆర్ హోటల్‌లో విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత నెల 13న కిర్గిస్తాన్ రాజధాని బిషేకేక్ పరిధిలోని అరేబియన్ దేశాల నుంచి వచ్చి ఈ ప్రాం తాల్లో చదువుతున్న ఈజిప్టు విద్యార్థులకు స్థానిక ప్రజలకు మధ్య జరిగిన చిన్న ఘర్షణలో ఈజిప్టు విద్యార్థులకు గాయాల య్యాయని, దీని గురించి తప్పుడు ప్రచారం జరగడంతో ఎందరో విద్యార్థులు విదేశీలకు వెళ్లే అవకాశం కోల్పోయారని అన్నారు. ఈ సదస్సుకు డైరెక్టర్ కే. నాగేశ్వరరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

కర్నూలు(అర్బన్), జూన్ 12: జిల్లాలో వైసీపీ నాయకుల అరాచకాలతో ఇబ్బంది పడిన బాధితులకు న్యాయం చేయాలని అన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం అండతో వైసీపీ నాయకులు కర్నూలు జిల్లాలో మైనార్టీలను టార్గెట్ చేసుకుని తీవ్రంగా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉగ్రవాదులను ఉరితీయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ప్రతినిధులు

కర్నూలు(రాజ్‌విహర్ సర్కిల్), జూన్ 12: కాశ్మీర్‌లోని వైష్ణోదేవి అలయానికి వెళ్తున్న భక్తులపై కాల్పులు జరిపి వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను బహిరంగంగా ఉరి తీయా లని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ డిమాండు చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి, ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ, బజ రంగ్‌దళ్ ప్రతినిధులు ఘటనలో మృతి చెందిన యాత్రికులకు నివాళి ఆర్పిం చారు. అనంతరం డీఆర్వో మధుసూదనరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విహెచ్‌పీ జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, నగర అధ్యక్షుడు టీ.సీ.మద్దిలేటి, బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ మీనుగ రాజేష్, సాయిరామ్, రామకృష్ణ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

కర్నూలు(న్యూసిటీ), జూన్ 12: జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముం దస్తు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ స భ్యుడు కేవీ నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య భవన్‌లో జరిగిన కర్నూలు మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభంకావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. మండల కార్యదర్శి హుసేనయ్య, నాయకులు రాఘవేంద్ర, బాలపీర, మృత్యుంజయుడు పాల్గొన్నా రు.

ఆవులు, దూడలను చంపరాదు: నగర పాలక సంస్థ పరిధిలో బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకుని ఆవులు, దూడలను చంపరాదని పశువైద్యా ధికారి డా.బి.మల్లన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశుసంవర్ధక శాఖ జేడీ ఆదేశాల మేరకు కమిటీ సభ్యులుగా డా.హేమంత్‌కుమార్, డా.దినకర్, డా.విజయభాస్కర్, డా.సతీష్‌లను నియమించామన్నారు. మాం సం విక్రయదారులు నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తీరనున్న కరెంటు కష్టాలు

పెద్దాసుపత్రిలో ట్రాన్స్‌ఫార్మర్‌కు రూ.18 లక్షలు

కర్నూలు(హాస్పిటల్), జూన్ 12: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కరెంటు కష్టాలు తీరనున్నాయి. న్యూడయోగ్నస్టిక్ బ్లాక్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ మురళిధర్ రెడ్డి రూ.18 లక్షలు మంజూరు చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సి.ప్రభాకర్ రెడ్డి న్యూడ యోగ్నస్టిక్ బ్లాక్‌కు విద్యుత్ వినియోగం పెరిగిందని, లోడ్ అధికంగా ఉందని కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కావాలని ఏపీఎంఎస్ఐడీసీ ఎండీకి విన్నవిం చారు. సూపరింటెండెంట్ మేరకు ఎండీ ఏపీ స్టేట్ ఎలక్ట్రికల్ బోర్డుకు రూ.18 లక్షలు యుద్ధ ప్రాతి పదికన మంజూరు చేశారు. న్యూడయోగ్నస్టిక్ బ్లాకులో అన్ని రకాల పరీక్షలు నిర్వహించేలా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు.

సమావేశ భవనానికి మరమ్మతులు

కర్నూలు(న్యూసిటీ), జూన్ 12: జిల్లా పరిషత్ సమావేశ భవనానికి మర మ్మతులు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలవడం తోపాటు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, మంత్రిగా కర్నూలు ఎమ్మెల్యే టీజీ వెంకటేష్ ప్రమాణస్వీకారం చేశారు. ఈనెల 19న జరిగే సర్వసభ్య సమావేశానికి నూతన మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిసింది. వైసీపీ ప్రభుత్వం ఉన్నంత వరకు సమావేశ భవనంలో అప్పుడప్పుడు మరమ్మతులు చేస్తారు. బడ్జెట్ అంతంతమాత్రంగానే ఉండేది. సమావేశ భవనంలో లైట్లు, ఫ్యాన్లు, కుర్చీలు, ఏసీలకు మరమ్మతులు చేస్తారు.

17 నుంచి ఒలింపిక్ డే సంబరాలు

కర్నూలు(స్పోర్ట్స్), జూన్ 12: ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుంచి ఒలింపిక్ డే సంబరాలు ప్రారంభమవుతాయని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానించారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈనెల 23న ఒలంపిక్ డే నిర్వహిస్తా మన్నారు. ఈసందర్భంగా నగరంలో క్రీడా పోటీలు, పరుగు పోటీలు నిర్వ హిస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సభా వేదిక వద్ద కోలాహలం





వేదిక ముందు నందమూరి, నారా కుటుంబ సభ్యులతో హీరో రామ్‌చరణ్

చంద్రబాబు అనే నేను..

ప్రభంజనమై మేమూ..

కేసరపల్లిలో ఘనంగా టీడీపీ కూటమి మహా పట్టాభిషేకం

ప్రజాతీర్పునకు పట్టాభిషేకమైంది. జనం ప్రభంజనమై పండుగలా కదిలింది. అభిమాన కోలాహలం నడుమ కేసరపల్లి జయకేతనమై ఎగరగా, గన్నవరం జనవరమై జేజేలు పలికింది. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను..' అనే మాటతో అభిమాన సంబరాలు అంబరాన్నంటాయి. కేసరపల్లిలో బుధవారం ఉదయం జరిగిన టీడీపీ కూటమి ప్రమాణస్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సినీ ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి



బస్సెక్కిన అభిమానం







చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండగా నందమూరి రామకృష్ణ భావోద్వేగం, బాలకృష్ణ, భువనేశ్వరి అనురాగం, సభావేదిక వద్ద నాగలితో ఓ రైతు ప్రదర్శన



వేదికపై బాలకృష్ణ, రజనీకాంత్ దంపతులు, చిరంజీవి



జనసేన, టీడీపీ, బీజేపీ స్టిక్కరింగ్ స్కూటర్లపై వినూత్నంగా..



బడికి వేళాయే...

- సమస్యల మధ్య పాఠశాలలు ప్రారంభం
- ఉపాధ్యాయులు, తరగతి గదుల కొరత
- అసంపూర్తి నిర్మాణాలతో విద్యార్థుల అవస్థలు
- నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

కర్నూలు(ఎడ్యుకేషన్), జూన్ 12: బడి గంట మోగనుంది. వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు గురువారం ఆరంభం కానున్నాయి. సెలవుల్లో ఆటపాటలతో గడిపిన విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి సిద్ధమయ్యారు. కానీ పాఠశాలలో అనేక సమస్యలు, అసౌకర్యాలు ఉన్నాయి. పెద్దపాడు బాలికల పాఠశాల, కర్నూలు ఎస్‌ఏపీ క్యాంపు పాఠశాలల్లో నిర్మిస్తున్న అదనపు గదులు మధ్యలోనే ఆగిపోయాయి. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంది. ఉచిత పాఠ్యపుస్తకాలు ఇంకా పాఠశాలలకు చేరలేదు. కర్నూలు జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మొత్తం 2,251 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 4,38,027 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 1193, ప్రాథమికోన్నత పాఠశాలలు 537, ఉన్నత పాఠశాలలు 521 ఉన్నాయి. అలాగే 738 ప్రైవేటు పాఠశాలల్లో 1,45,112 మంది చదువుకుంటున్నారు. జిల్లాలో ప్రభుత్వ అన్ని యాజమాన్య పాఠశాలలు 1472 ఉన్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 972, ప్రాథమికోన్నత పాఠశాలలు 181, ఉన్నత పాఠశాలలు 319 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 2,90,641 మంది 1 నుంచి 10వ తరగతి వరకు చదువుకుంటున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 7947 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు.

అర్ధాంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులు:

నాడు-నేడు రెండో విడతలో ఉమ్మడి జిల్లాలో 2,074 పాఠశాలల్లో రూ.552 కోట్లను కేటాయించారు. అదనపు తరగతి గదుల పనుల నిర్మాణ పనులు, పాఠశాలలో తాగునీరు ఆర్వో ప్లాంటు, మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్, విద్యుత్ సౌకర్యం, మైనర్ రిపేర్లు, గ్రీన్ బోర్డ్ అమర్చడం, రంగులు వేయడం వంటి పనులు చేపట్టారు. నిధుల కొరత కారణంగా అదనపు తరగతి గదుల పనులు నిలిచిపోయాయి. చాలా పాఠశాలల్లో విద్యార్థుల నిష్పత్తికి తగ్గట్లుగా తరగతుల గదులు లేవు. జిల్లాలో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి ప్రకారం ఇంకా 3వేలకు పైగా ఉపాధ్యాయులు అవసరం ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు వివరిస్తున్నారు. ముఖ్యంగా ఆదోని డివిజన్‌లో ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉంది.

వేసవి సెలవుల అనంతరం గురువారం పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యా యులను డీఈఓ శామ్యూల్ ఆదేశించారు. మరుగుదొడ్లు, వంట గదులు, తరగతి గదులు శుభ్రం చేయించాలని ఆదేశించారు.



కర్నూలు ఎస్‌ఏపీ క్యాంప హై స్కూల్‌లో బేసిమట్టం వద్దే ఆగిపోయిన అదనపు తరగతి గదుల భవనాలు



కేక్ కట్ చేస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్

అభివృద్ధి మార్గదర్శకుడు చంద్రబాబు

నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, జూన్ 12: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే మార్గదర్శకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు అని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం ఓర్వకల్లు మండలంలోని హుశేనాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. కళాకారులు పాడిన ఎన్టీఆర్ పాటలు, టీడీపీ గీతాలు హోరెత్తించాయి. మల్లెల రాజశేఖర్, ఆయన సతీమణి మల్లెల జ్యోతిలు కేక్ కట్ చేశారు. అనంతరం మల్లెల రాజశేఖర్ దంపతులను, మండల సమాఖ్య గౌరవ సలహాదారు విజయభారతి మల్లెల దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాల్వబుగ్గ మాజీ చైర్మన్ చంద్రపెద్ద స్వామి, ముస్లీం మైనార్టీ నాయకుడు మహబూబ్‌బాషా, కాపు సంఘం నాయకులు కేవీ మధు, టీడీపీ తెలుగు యువత మండల అధ్యక్షుడు రాము, మండల కన్వీనర్ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని వీక్షిస్తున్న టీడీపీ నాయకులు, ప్రజలు

సత్వర న్యాయం అందించిన లోక్ అదాలత్

కర్నూలు(లీగల్), జూన్ 12: ఫైనాన్స్ కంపెనీ కేసులో నష్టపోయిన బాధితుడికి మంగళవారం సత్వర న్యాయ సహాయాన్ని అందించినట్లు శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షుడు ఎం.వెంకట హరినాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు జిల్లాకు చెందిన ఫిర్యాది షేక్ షకీర్ తన లారీని మహావీర్ ఫైనాన్స్ అనే మరో కంపెనీకి హామీగా పెట్టి రూ.4 లక్షల రుణం తీసుకున్నాడు. అయితే.. ఆ రూ.4 లక్షల మొత్తాన్ని మహావీర్ ఫైనాన్స్ కంపెనీ నేరుగా శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీకి బదిలీ చేసింది. దీంతో తనకు రావాల్సిన బ్యాలెన్స్ మొత్తం రూ.1,88,975 వాపసు చేయాలని బాధితుడు శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీకి కోరారు. అయితే ఆ కంపెనీ స్పందించకపోవడంతో బాధితుడు శాశ్వత లోక్ అదాలత్‌ను ఆశ్రయించాడు. దీంతో శాశ్వత లోక్ అదాలత్ ఇరు పార్టీలతో చర్చించి ఇద్దరికీ ఆమోద యోగ్యంగా కేసును పరిష్కరించింది.

అవినీతికి ఆస్కారం లేదు

- బీసీ వెల్ఫేర్ శాఖపై ఆరోపణలు అవాస్తవం
- జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి. వెంకటలక్ష్మి

కర్నూలు(కలెక్టరేట్), జూన్ 12: జిల్లా బీసీ సంక్షేమశాఖలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి. వెంకటలక్ష్మి వెల్లడించారు. ఇటీవలి కాలంలో తమ శాఖపై వస్తున్న ఆరోపణలపై ఆమె స్పందించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ... జిల్లా బీసీ సంక్షేమ శాఖలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉద్యోగులను తాను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. తాను విధుల్లో చేరినప్పటి నుంచి నిజాయితీగా స్వతంత్రంగా విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను ప్రతిరోజు వసతిగృహాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు వారి ప్రగతికి కృషి చేస్తున్నానని తెలిపారు. తన పనితీరు ఆధారంగా మాత్రమే కలెక్టర్లు, ట్రైబల్ వెల్ఫేర్ బీసీ కార్పొరేషన్ ఐసీడీసీ ఇన్‌చార్జిలుగా నియమించారని తెలియజేశారు. మూడేళ్లుగా అంగన్‌వాడీ నియామకాలే జరగలేదని, అలాంటప్పుడు అందులో అక్రమాలు ఎలా చోటు చేసుకుంటాయన్నారు. అదేవిధంగా హాస్టల్ వార్డెన్ల బదిలీలు, ఇన్‌చార్జిలుగా నియామకం కలెక్టర్ ఆదేశాలలో నిబంధనల మేరకే జరిగాయన్నారు. విధి నిర్వహణలో కఠినంగా ఉండటంతో మహిళా అధికారి అన్న విచక్షణ కూడా లేకుండా తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారన్నారు. డిపార్ట్‌మెంట్‌లోని కొందరు వార్డెన్లు యూనియన్ నాయకులతో కలసి శాఖపై ఆరోపణలు చేయిస్తున్నారన్నారు. అసత్య ఆరోపణలతో పాటు, శాఖాపరంగా విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

ఆదోని

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

నేటి నుంచి బడులు పునప్రారంభం

● విద్యార్థులకు అరకొర పాఠ్యపుస్తకాలే

ఆదోని (అగ్రికల్చర్), జూన్ 12: వేసవి సెలవులు ముగిశాయి. నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలను గత వైసీపీ ప్రభుత్వం బడులు తెరిచిన రోజే అందిస్తామని గొప్పలు చెప్పింది. ఇప్పటికీ పాఠ్యపుస్తకాలు బడులకు చేరలేదు. అరకొర పాఠ్య పుస్తకాలే ఎంఆర్‌సీలకు చేరాయి. ఆదోని మండలంలో 139 పాఠశాలలు ఉండగా అందులో 28,942 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠ్యపుస్తకాలు 80శాతం మాత్రమే ఎంఆర్సీకి చేరాయి. ఇందులో ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు పాఠ్యపుస్తకాలు వచ్చాయి. 8,9 తరగతికి చెందిన కన్నడ, ఉర్దూ మీడియం పాఠ్యపుస్తకాలు రాలేదు. 10వ తరగతి ఫిజిక్స్ పాఠ్యపుస్తకం రావాల్సి ఉందని ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. వీటితో పాటు యూనిఫామ్, బూట్లు, డిక్షనరీ రావాల్సి ఉందన్నారు.

శిక్షణ పత్రాల అందజేత

ఆదోని టౌన్, జూన్ 12: మహాయోగి లక్ష్మమ్మ అవ్వ ఎడ్యుకేషనల్ సొసైటీ తరపున ఉచిత కుట్టు శిక్షణ పొందిన 26 మంది మహిళలకు బుధవారం సొసైటీ నిర్వాహకులు శిక్షణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అవ్వ బ్యాంకు ఉపాధ్యక్షుడు బాదమి లక్ష్మయ్య శెట్టి, బీఎంవో చైర్మన్ సుబ్బయ్య మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రంలో 2,130 మంది మహిళలకు ఉచిత శిక్షణ అందజేశామని, వీరిలో అనేకమంది స్వయం ఉపాధి పొందడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అవ్వ బ్యాంకు డైరెక్టర్లు ఆర్ఎంజీ రెడ్డి, అశ్వర్థ నారాయణ, ఆంజనేయులు, హెస్సేన్ అహ్మద్ పాల్గొన్నారు.

విద్యార్థుల కిట్ల నాణ్యత పై పరిశీలన

ఆదోని టౌన్, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు నాణ్యతగా ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని బీజేపీ ఆదోని అసెంబ్లీ కో-కన్వీనర్ నాగరాజ్ గౌడ్ అన్నారు. విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్న పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులను బీజేపీ నాయకులు బుధవారం ఎంఈవో శ్రీనివాసులు సమక్షంలో పరిశీలించారు.



ఆలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



ఆస్పరిలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం..



గజ్జెహళ్లిలో బాణసంచా పేల్చి సంబరాలు





హొళగుంద, ఆలూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు




మద్దికెర రంగనాథ స్వామి ఆలయంలో పూజలు చేస్తూ..

అంబరాన్నంటిన సంబరాలు

రాష్ట్ర ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కృష్ణజిల్లా కేసరపల్లిలో ప్రమాణ స్వీకారం చేయడంతో జిల్లా వ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం ఆదోని పట్టణంలో టీడీపీ శ్రేణులు జోరువానను సైతం లెక్కచేయకుండా పెద్దసంఖ్యలో తరలివచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి, ఎల్లమ్మగుట్ట తండా తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు ఆ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు. ఆస్పరిలో స్థానిక గాంధీ పార్క్‌లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆలూరు పట్టణంలో అంబేడ్కర్, వాల్మీకి విగ్రహాలకు పూలమాల వేసి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. హొళగుంద, గజ్జెహళ్లిలో కేక్ కట్ చేసి, బాణాసంచా కాలుస్తూ సంబరాల్లో మునిగితేలారు.

పత్తికొండలో తెలుగు యువత, జనసేన ఆధ్వర్యంలో విజయోత్సవ బైక్‌ర్యాలీ నిర్వహించారు. మార్కెట్‌యార్డ్‌వద్ద నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అక్కడి నుంచి బైక్‌ర్యాలీ అంబేడ్కర్ సర్కిల్‌వరకు సాగింది. అనంతరం నాలుగు స్తంభాలకూడలిలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. దేవనకొండ టీడీపీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారాని తిలకించేందుకు ప్రత్యేకంగా స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్‌లో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి బాణా సంచాపేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. బదినేహాల్ గ్రామంలో భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కోసిగి , వందగల్లు, డి.బెళగల్, కోల్‌మాన్‌పేట తదితర గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలతోపాటు బీజేపీ, జనసేన నాయకులు సంబరాలు చేసుకుని స్వీట్లు పంపిణీ చేశారు.

ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్



ఆదోనిలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం..



పూలమాల వేస్తున్న తెలుగు యువత నాయకులు



వెల్దుర్తిలో చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం





ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణస్వీకారాన్ని తిలకిస్తున్న మహిళలు, తుగ్గలిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు





మంత్రాలయం, కౌతాళంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కోసిగిలో టీడీపీ, బీజేపీ జెండాలు ఎగురవేస్తున్న నాయకులు

నాగలదిన్నెలో అక్రమ కట్టడాల కూల్చివేత

నందవరం, జూన్ 12 : మండల పరిదిలోని నాగలదిన్నె గ్రామంలో అక్రమ కట్టడాలను అధికారులు బుధవారం తొలగించారు. స్మశానం విషయంలో బాధిత కుటుంబాలు హైకోర్టు, లోకాయుక్తను ఆశ్రయించారు. ఈ విషయంపై ఆంధ్రజ్యోతి మెయిన పేజీలో 'మర భూమిని వదలరా' అన్న శీర్షికను ప్రచురితమైన వార్తకు ఎట్టకేలకు అధికారులు స్పందించారు. అప్పట్లో అధికారులు రేకుల షెడ్లను తొలగించి మరోసారి వాటి జోలికి వెళ్లొద్దని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ నియెజకవర్గ నాయకుల ప్రోద్బలంతో మళ్లీ నిర్మాణాలు చేపట్టారు. అప్పట్లో వైసీపీ నాయకుల అక్రమ కట్టడాలకు అధికారులు తెర వేశారు. మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మరింత ప్రోత్సహం ఇవ్వడంతో వైసీపీ నాయకులు మరింత రెచ్చిపోయారు. కట్టడాలను ఆపకుండా దుకాణాలు పూర్తి చేశారు. అందులో హైకోర్టులో, లోకాయుక్తలో స్మశాన స్థలాన్ని వెంటనే ఖాళీ చేయాలని అధికారులకు ఆదేశించారు. దీంతో ఎమ్మిగనూరు రూరల్ సీఐ మోహన్‌రెడ్డి, తహసీల్దారు ఓబులేసు, ఈవోపీఆర్డీ ఈశ్వరయ్య, ఆర్ఐ జర్మియా,ఎస్‌బీ అధికారి మురళి, పోలీసులు బుధవారం అక్రమ దుకాణాలను తొలగించారు. గ్రామంలో వైసీపీ నాయకులు అక్రమంగా స్థలాలను కబ్జా చేసి అక్కడ ఇళ్లు కూడా కొంత మంది నాయకులు నిర్మించుకున్నారు. వీరిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



నాగలదిన్నెలో అక్రమ కట్టడాలను కూల్చేస్తున్న అధికారులు

నీట్ ఫలితాల్లో దీక్షా కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఎమ్మిగనూరు, జూన్12: ఈఏపీసీఈటీ, నీట్ ఫలితాల్లో పట్టణంలోని దీక్షా కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. జూన్ 11న విడుదలైన ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరచి డివిజ న్ టాపర్లుగా నిలిచినట్లు కళాశాల సీఈవో తిరుమలరెడ్డి తెలిపారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో జి.రంగమ్మ ఈఏపీసీఈటీలో 2203వ ర్యాంకు, జి. ఉమ్మెహఫ్సా నీట్‌లో 370 మార్కులతో డివిజ న్ టాపర్లుగా నిలిచారన్నారు. అలాగే పి.సోనాలి 5640, నందిని 7939, ఇందు 7941, సునీత 8226, ధరణి 9193, సాయిసింహ 9960, ఆకాష్ 11238, తనాజ్ 11396 ర్యాంకులను సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే ఈఏపీసీఈటి ఫలితాల్లో ఏడుగురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల సిబ్బంది అభినందించారు.

ప్రైవేటు విద్యాసంస్థల్లో దోపిడీని అరికట్టాలి

మద్దికెర, జూన్ 12: మండలంలో ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్న దోపిడీలను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, మండల అధ్యక్షుడు అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలను వెంటనే సీజ్ చేయాలన్నారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పేరుతో కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్న దోపిడీని అరికట్టాలని, అనుమతులు లేని కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.

ఫుట్‌బాల్ కోచ్‌కు ఆర్థిక సాయం

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 12 : పట్టణంలో ఫుట్‌బాల్ కోచ్ మాబుసాబ్‌కు ఆర్థిక సహాయం అందచేసిన క్రీడాకారులు.ఫుట్‌బాల్ కోచ్ మాబుసాబ్ గత నెల రోజులుగా న్యూమోనియాతో ఆసుపత్రిలో చికిత్సపొంది వచ్చిన తమ గురువు గురించి బాగోగులు తెలుసుకొన్న పట్టణ ఫుట్‌బాల్ క్రీడాకారులు రూ.105000 ఆర్థిక సాయం చేసి తమ గురువుపై ప్రేమని చాటుకున్నారు.

ఉగ్రవాదుల పై కఠినంగా వ్యవహరించాలి : వీహెచ్‌పీ

ఆదోని టౌన్, జూన్ 12: దేశ సరిహద్దుల్లో జరుగుతున్న ఉగ్రదాడులపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. జిల్లా కార్యదర్శి హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 9న జమ్మూ కాశ్మీర్‌లోని వైష్ణోదేవి యాత్ర చేసుకొని వస్తున్న హిందూ భక్తుల బస్సుపై ఇస్లామిక్ ఉగ్రవాదులు జరిపిన బాంబు దాడులలో అనేకమంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. వీహెచ్‌పీ జిల్లా కోశాధికారి కొంగే పంపాపతి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ధనాపురం హెచ్ఎం మృతి

ఆలూరు, జూన్ 12: ధనాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు (56) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య లక్ష్మీదేవితో పాటు కుమారుడు పవన్, కూతురు శ్రీజ ఉన్నారు. ఆయిన ఆకస్మిక మృతి పట్ల ఎస్టీయూ నాయకులు నాగరాజు, యూటీఎఫ్ నాయకుల కాసీం, సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ స్వామి, గోవిందప్ప, నరసన్న ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పండ్ల తోటల పెంపకాలతో రైతుల అభివృద్ధి

తుగ్గలి, జూన్ 12: పండ్ల తోటల పెంపకంతో రైతులు అభివృద్ధి చెందుతారని ఏపీవో రామక్రిష్ణ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక ఏపీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ఆయన మాట్లాడుతూ మండలానికి 600 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టాలని జిల్లా అధికారులు సూచించారని పేర్కొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షం

మద్దికెర, జూన్ 12: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రముఖ విరాళదాత పారా రామచంద్రప్రసాద్, మెడికల్ తిమ్మప్ప అన్నారు. బుధవారం మండలంలోని పెరవలి గ్రామంలోని ఎంతో ప్రసిద్ధి చెందిన రంగనాథస్వామి దేవాలయంలో 101 టెంకాయలు కొట్టి పూజలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్ల చీకటి పాలన పోయి ప్రజల పాలన వచ్చిందన్నారు. ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడమే కాకుండా అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని, చివరికి రాజధాని లేని రాష్ట్రంగా చేశారనీ అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహులు గౌడు, కుంకా రవీంద్రబాబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాలప్యాకెట్లు, చిక్కీలపై జగన్ బొమ్మ మారింది



మద్దికెర, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పాలప్యాకెట్లు, చిక్కీలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఫోటో మారిపోయింది. అంగన్‌వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు కోడిగుడ్లు, రాగిపిండి, పాలు, పోషణ కిట్లు, చివరికి పాఠశాలలో విద్యార్థులకు అందించే చిక్కీలపై జగన్ ఫోటో కవర్లను ఏర్పాటు చేశారు. ఇప్పుడు వాటిని తొలగించి ప్రభుత్వ సీల్ మాత్రమ ఉంది. ఏదేమైనా జగన్ రెడ్డి బొమ్మలు లేకుండా అంగన్‌వాడీ కేంద్రాల పాఠశాలలకు బుధవారం పాలప్యాకెట్లు, చిక్కీలు ఉన్న వాటిని సరఫరా చేశారు.